క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల


కరపత్రాలు విడుదల చేస్తున్న జెడ్పీచైర్మన్

బొమ్మలరామారం : మండలంలోని నాగినేని పల్లి గ్రామంలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ ఉమామ హేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, టీఆర్‌ఎస్ నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, బట్కీరు బీరప్ప, జూపల్లి భరత్, రామిడి రాంరెడ్డి, రామిడి నర్సింహ్మా రెడ్డి, సల్లా నర్సింహ, మహేందర్, మల్లేష్, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పిల్లలపై ప్రభావం చూపుతున్న సామాజిక మాధ్యమాలు


అవగాహన కల్పిస్తున్న నాగేశ్వర్‌రావు

చౌటుప్పల్ : సామాజిక మాధ్యమాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అంతర్జాతీయ మోటివేటర్ గంపా నాగేశ్వర్‌రావు అన్నారు. విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాల నుంచి దృష్టి ఎలా మళ్లించాలన్న అంశాలను వివరించారు. 0-5, 6-12, 13-19 మధ్య వయసు గల పిల్లలను ఎప్పటికప్పుడు ఎలా చూసుకోవాలో తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మోటకొండూర్ : మోటకొండూర్ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, నలుగురు వార్డు సభ్యులు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఇంటి పన్నులు వసూలు చేసి ఎస్టీఓలో జయచేయటం లేదని, ఈజీఎస్ నిధులను సొంత అవసరాలకు డ్రా చేసి వినియోగించుకుంటున్నారని విమర్శించారు. ఫిర్యాదు అందించిన వారిలో రేగు ప్రభాకర్, వంగపల్లి సిద్దమ్మ, వంగపల్లి మహేందర్, జూకంటి ప్రమీల ఉన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధం

మోటకొండూర్ : అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నానని వచ్చిన ఆరోపణలపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత తెలిపారు. సోమవారం ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు కలెక్టరేట్‌లో చేసిన ఫిర్యాదుకు ఆమె స్పందిస్తూ మాట్లాడారు. ఆరోపణలు చేయటం కాదని, వాటిని నిరూపించాలని సవాల్ చేశారు.

భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలి


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవాలని భావ ప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, నాస్తికులు, హేతువాదులు, అంబేద్కర్ వాదులపై జరుగుతున్న మతోన్మాద మూకల దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భక్తి, మతం ముసుగులో దాడుగు చేయడం తగదన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, నాయకులు కల్లూరి మల్లేశం, చంద్రారెడ్డి, పాండు, శంకర్, ఏశాల అశోక్, నర్సింహ, కృష్ణ పాల్గొన్నారు.

విజేతలకు షీల్డ్‌లు, నగదు అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు నిర్వాహకులు సోమవారం నగదు బహుమతి, షీల్డులు అందజేశారు. కార్యక్రమంలో గాంధీనగర్ యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి నగేష్, కార్యదర్శులు కూరెళ్ల సామేల్, కూరెళ్ల చిన్నా, ప్రతినిధులు చుక్కా అశోక్, కూరెళ్ల రమేష్, చెడిపల్లి ఆదిత్య, గోపాల్‌దాస్ ప్రకాష్, మెంట రాజు, బందెల శ్రీను, కూరెళ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్టాండ్

- 1996లో రూ.8 లక్షలతో నిర్మాణం
- ఆవరణలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు ఉండడంతో వృథాగా వదిలేసిన అధికారులు
- శిథిలావస్థకు చేరుకుంటుండడంతో వినియోగంలోకి తీసుకురావాలని వేడుకోలు


గుండాలలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్

గుండాల : ప్రయాణికుల సౌకర్యం కోసం మండల కేంద్రంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్ నిరుపయోగంగా మారింది. అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా బస్టాండ్ ఆవరణలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు ఉన్నాయనే సాకుతో 25 సంవత్సరాలుగా బస్టాండ్‌ను వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. 1996లో అప్పటి ప్రభుత్వ హయాంలో రాజ్యసభ సభ్యుడు ఆకారపు సుదర్శన్ నిధుల నుంచి రూ.8 లక్షలతో బస్టాండ్‌తో పాటు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. కానీ నేటికీ దానిని ప్రారంభించకపోవడంతో వలస కార్మికులకు, బాటసారులకు ఆవాసంగా మారింది. బస్టాండ్ ప్రారంభం కాకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు రోడ్ల పైన, షాపుల ఎదుట నిలబడాల్సి వస్తోంది. వర్షకాలం వచ్చినప్పుడు ప్రయాణికుల బాధలు వర్ణనాతీతం. లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్‌ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి



మండల కేంద్రంలో రూ.8 లక్షలతో 1996 సంవత్సరంలో నిర్మించిన బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంది. తక్షణమే ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ పైన ఉన్న హైటెన్షన్ వైర్లను తొలగించి బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

– కొర్న నరేష్, పెద్దపడిశాల ఎంపీటీసీ

విద్వేషాలు సృష్టించేందుకు కేంద్రం కుట్ర

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


సీసీరోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : రాష్ట్రంలో మతాల పేరుతో విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందడానికి కేంద్రం కుట్రలు చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో రూ.30లక్షల ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల సీడీపీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. రామన్నపేట పట్టణ అభివృద్ధికి నాలుగేళ్లలో రూ.1.50కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.50లక్షల పనులను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. మెయిన్‌రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం సీఎంను కలిసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, ఏసీపీ ఉదయ్‌రెడ్డి, సీఐ చింతా మోతీరాం, తహసీల్దార్ ఆంజనేయులు, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్‌మెంబర్ ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, మండల, పట్టణ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోతరాజు సాయి, వార్డుసభ్యులు జహేరాబేగం,రాధిక, లగ్గోని యాదయ్య, బడుగు రఘు, బాలగోని శివ, నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం : విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ అన్నారు. గుడిమల్కాపురం గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ, మైక్‌సెట్, అంగన్ వాడీ కేంద్రం చిన్నారులకు ఆట వస్తువులు, గ్యాస్ స్టౌవ్, పప్పు కుక్కర్‌తో పాటు బాలింతలకు చైర్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మన్నె పుష్పలత, పొట్ట సత్యం, కొండ పద్మ, హెచ్ఎం మంజులవాణి, నజీర్, శైలజ, వరలక్ష్మి, కార్తీక్, ధనరాజ్ ఉన్నారు.

ఏసీడీ విద్యుత్ చార్జీలు రద్దుచేయాలి


సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు

భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలతో పాటు అదనంగా విధిస్తున్న ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రిన్స్‌చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ మాట్లాడుతూ ఏసీడీ చార్జీల విధింపుతో సామాన్యులపై భారం పడుతుందని, ఈ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షకీల్, రమేష్, సాయి నివాస్, వాహెద్, అమెర్, రాకేష్, సోహైల్, పృథ్వీరాజ్, తరుణ్, రేవంత్, వెంకట్, దిలీప్ ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కోరారు. సోమవారం సుందరయ్య భవనలో జరిగిన అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణికి ధర్నాకు సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. వారిలో యూనియన్ అధ్యక్షురాలు బూరుగు స్వప్న, కార్యదర్శి చిలువేరు రమాకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉదయభాగ్య, అరుణ, శోభ, ప్రమీల, విజయలక్ష్మి, వసంత, సునిత, కల్పన, జయమ్మ పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి ఏర్పాటైన జూలూరు పీఏసీఎస్‌లో ఎలాంటి తీర్మానాలు, డైరెక్టర్ల సంతకాలు లేకుండానే డబ్బులు డ్రా చేసి అవినీతికి పాల్పడిన చైర్మన్, సీఈఓలపై చర్యలు తీసుకొని, డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు గూడురు అంజిరెడ్డి, రాంచంద్రారెడ్డి, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, సోముల కృష్ణారెడ్డి, కల్కూరి భిక్షపతి పాల్గొన్నారు.

క్రీడా మైదానం పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలోని క్రీడా మైదాన నిర్మాణ పనులను, ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా ఏర్పాటు చేయనున్న పుట్‌పాత్‌ను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు ఉన్నారు.

నేతాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి


రామన్నపేటలో నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


భువనగిరి : నేతాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న చందా మహేందర్ గుప్తా


చౌటుప్పల్ : నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

రామన్నపేట : నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం రామన్నపేటలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల, నీర్నెముల, కక్కిరేణి గ్రామాల్లో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి, మధు, ధర్మపురి, ప్రధానోపాధ్యాయుడు జి.నరసింహ, వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని పద్మావతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి పట్టణ కార్యదర్శి నల్లబెల్లి శివకుమార్, అఖిల్, ప్రసాద్, ప్రదీప్, వైష్ణవి, చైతన్య పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తాలో చంద్రబోస్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి రత్నపురం బలరాం, మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, కౌన్సిలర్ ఉదయగిరి విజయ్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో డీఐఈఓ రమణి, కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు హరిశంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాగేళ్లి సుధాకర్,బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, సీలోజు శ్రీ రాములు, మారోజు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ టౌన్ సెక్రెటరీ జోగు దుర్గాప్రసాద్, కూరెళ్ల నిఖిల్, సాయికుమార్, ఉమా శంకర్, శ్రావణ్, కరుణాకర్ ఉన్నారు.

చౌటుప్పల్ : నేజాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. లింగోజిగూడెంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్‌చంద్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేష్, దేప శ్యాంసుందర్, వల్లందాసు


మోత్కూరు : నేతాజీకి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

సతీష్, నేలపట్ల మధు, పిల్ల లక్ష్మయ్య ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు, ఉప్పల రవికుమార్, చిలువేరు రమేష్, శ్రావణి, శంకర్, సురేష్‌కుమార్, రవికాంత్‌చారి ఉన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నేతాజీ జయంతి నిర్వహించారు. సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

→ **క్యాలెండర్ ఆవిష్కరణ**

భువనగిరి : టీయూటీఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రూపొందించిన నూతన క్యాలెండర్‌ను సోమవారం డీఈఓ కార్యాలయంలో డీఈఓ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు లచ్చుమల్ల వెంకటన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉయ్యాల బిక్షమయ్య, కడియం సోమయ్య, నాయకులు నర్సింహులు, దాసు, హరికిషన్,సత్తయ్య ఉన్నారు.

→ **బీఆర్‌ఎస్‌లో చేరిక**

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బొక్క పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

→ **బీజేపీ ఆధ్వర్యంలో పరీక్షా పే చర్చ**

వలిగొండ : మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 105 మంది పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఆర్ట్ అండ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బంధారపు లింగస్వామి, దంతురు సత్తయ్య, నాగేల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, మారోజు అనిల్ కుమార్, శ్రీరాములు, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

→ **పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన**

భువనగిరి : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడిలో భాగంగా చేపట్టిన పనులను సోమవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పాఠశాలలో క్రీడాపోటీలు ప్రారంభించారు. ఆమె వెంట సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు శశికుమార్ పాల్గొన్నారు.

→ **పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

చౌటుప్పల్ : గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు రామలింగం, అంజయ్య, వెంకటేష్, సుధాకర్, భిక్షపతి, యాదయ్య, భాస్కర్,

సంక్షిప్త సమాచారం

తదితరులు ఉన్నారు.

→ **ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

భువనగిరిటౌన్ : ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయం కార్యదర్శి బాలరాజు, జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని, రైతు పంట రుణాలు మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలో ఈ నెల 26న ట్రాక్టర్లు, బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అలివేల, ధర్మయ్య, భాస్కర్‌రెడ్డి, అశోక్, శ్రీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

→ **ఆడిట్‌కు సహకరించాలి**

సంస్థాన్ నారాయణపురం : ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై ఆడిట్ టీంకు సహకరించాలని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహారావు, ఏపీఓ ప్రశాంతి, లహరి తదితరులున్నారు.

→ **మత్స్యకార్మిక సొసైటీ కమిటీ ఎన్నిక**

భువనగిరి : మండలంలోని బస్వాపూర్ గ్రామ మత్స్యకార్మిక సొసైటీ కమిటీని సోమవారం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉడుత శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా గొటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజుల, మాజీ ఎంపీటీసీ కేశవపట్నం రమేష్, టీఆర్‌ఎస్ మండల నాయకులు ర్యాకల శ్రీనివాస్, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, నాయకులు ఉన్నారు.

→ **విద్యార్థులకు టై, బెల్టు, షూస్ అందజేత**

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు సోమవారం ఎస్ఎంసీ చైర్మన్ వెలిమినేటి భారతిసోమయ్య దంపతులు రూ. 15వేల విలువ గల టై, బెల్టు, షూస్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వెలిమినేటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

→ **డివైడర్ నిర్మించాలి**

మోత్కూరు : మోత్కూరు పట్టణంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై టీవీఎస్ షోరూం వద్ద డివైడర్ నిర్మించాలని సోమవారం సాయంత్రం ఆ ప్రాంత వాసులు ఆందోళనకు దిగారు. స్టేట్ బ్యాంక్ చేరువలో డివైడర్ నిర్మాణ పనులను వారు అడ్డుకున్నారు. టీవీఎస్ షోరూం వద్దనే డివైడర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

→ **బాధిత కుటుంబానికి ఆర్థికసాయం**

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాంనగర్‌కాలనీకి చెందిన శ్యామల మల్లమ్మ ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.25వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు సోమవారం కాలనీకి చెందిన యువకులు మృతురాలి భర్త బొందయ్యకు నగదు అందజేశారు. వారిలో వర్కాల కుమార్‌గౌడ్, తొర్పునూరి బాబు, తొర్పునూరి రవి, మార్గం నర్సింహ, బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఎర్రసాని శ్రీను, స్వామి, భానుప్రకాష్ తదితరులు ఉన్నారు.

→ **ప్రమాదాల నివారణపై అవగాహన**

చౌటుప్పల్ : తాటిచెట్లు ఎక్కే క్రమంలో జరిగే ప్రమాదాలు.. వాటి నివారణపై చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో గీతకార్మికులకు సోమవారం అవగాహన కల్పించారు. గీత కార్పొరేషన్ రుణ మంజూరు ఇన్‌చార్జ్ పాముగుంట్ల రవీందర్ ఆధ్వర్యంలో సేఫ్టీ మోకుతోపాటు పలు అంశాలను వారికి వివరించారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వి.వెంకటనర్సయ్య, రాగీరు కిష్టయ్య, బత్తుల లక్ష్మయ్య, మారగోని అశోక్, ఏ.అశోక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

→ **సరిహద్దులు ఏర్పాటు చేయాలి**

వలిగొండ : 4 గ్రామాల సరిహద్దుల్లో నెలకొన్న రైతుల భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ వలిగొండ మండలం వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం కోరారు. ఈమేరకు సోమవారం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వలిగొండ మండలం వెంకటాపురం శివారు సర్వేనంబర్ 41లోని వ్యవసాయ భూమి అరూరు, వెంకటాపురం, గంగాపురం, లింగరాజుపల్లి గ్రామాల్లోని రెవెన్యూ పరిధిలో ఉందని, సర్వే చేసిన హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

→ **భీమ్‌రావ్ అంబేద్కర్ అసోసియేషన్ ఎన్నిక**

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలో సోమవారం భీమ్‌రావ్ అంబేద్కర్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కూతురు నర్సింహులు, ఉపాధ్యక్షుడు వర్కల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి గుజ్జుక ఉపేందర్, సహాయ కార్యదర్శి వర్కల శ్రీకాంత్, కోశాధికారి వర్కల నర్సింహులు, యూత్ అధ్యక్షుడు గుజ్జుక సందీప్, యూత్ ఉపాధ్యక్షుడు వర్కల అజయ్, వర్కల కార్తీక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

చేసిన పనులకు బిల్లులు వస్తలేవ్..

- మోత్కూరు మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ధ్వజం


మాట్లాడుతున్న ఎంపీపీ రచ్చ కల్పన

మోత్కూరు : అభివృద్ధి పనులు చేపట్టాలని ఓ వైపు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, కానీ చేసిన పనులకు మాత్రం బిల్లులు రావడం లేదని పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోయారు. సోమవారం మోత్కూరులో ఎంపీపీ రచ్చ కల్పన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. అధికారులు ఒత్తిడి తేవడంతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, డ్రెయినేజీ నిర్మాణాలు, నర్సరీల పెంపకం తదితర అభివృద్ధి పనులను అప్పులు చేసి చేయించామన్నారు. ఈ పనులకు గత ఐదారు నెలలుగా బిల్లులు రావడం లేదని పాలడుగు, దత్తప్పగూడెం, పొడిచేడు, దాచారం, అనాజిపురం, ముశిపట్ల, పాటిమట్ల గ్రామాల సర్పంచ్‌లు మర్రిపల్లి యాదయ్య, ఎలుగు శోభ, పేలపూడి మధు, అండెం రజిత, ఉప్పల లక్ష్మి, పైళ్ల విజయ, దండెబోయిన మల్లేషం ఆవేదన వ్యక్తం చేశారు. పాటిమట్ల ప్రాథమిక పాఠశాలలో 57 మంది విద్యార్థులు ఉన్నారని, ఒక టీచర్ మూడు నెలలు సెలవు పెట్టగా ఒక్కరే పని చేస్తున్నారని, ఒక టీచర్‌ను డిప్యూటేషన్‌పై నియమించాలని ఎంపీపీ రచ్చ కల్పన, సర్పంచ్ దండబోయిన మల్లేషంలు ఎంఈఓను కోరారు. ఫుడ్ ప్రాసెస్ కింద మహిళా సంఘాలకు ఇచ్చే యూనిట్ల మంజూరులో కనీసం ప్రజాప్రతినిధులకు తెలియకుండానే ఎలా ఎంపిక చేసి అందజేస్తారని ఎంపీపీ రచ్చ కల్పన, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, సర్పంచ్ యాదయ్యలు ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీడీఓ ఎల్.చంద్రమౌళి, తహసీల్దార్ షేక్ అహ్మద్, సీడీపీఓ జ్యోష్న, వెటర్నరీ ఏడీ మోతిలాల్‌నాయక్, ఏఓ కె.స్వప్న, ఎంఈఓ వి.శ్రీధర్, పీహెచ్‌సీ డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఉద్యాన శాఖ క్లస్టర్ ఆఫీసర్ నసీమా, ఏపీఎం వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

అభివృద్ధికి కృషిచేయాలి

అడ్డగూడూరు : మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ధరణి పోర్టల్ ద్వారా చేసే భూ రిజిస్ట్రేషన్లను తహసీల్దార్ పరిశీలించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయాలని చౌల్లరామారం సర్పంచ్ జోజి అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, సర్పంచ్‌లు త్రివేణి, జోజి, బాలు, ఎంపీటీసీలు భారతమ్మ, వెంకటయ్య, యాదమ్మ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు ఎంపిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. భువనగిరిలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిలో 30మందిని నిర్వాహకులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఈ విద్యార్థులు 28, 29తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

ఉపాధి హామీ కూలీలకు శిక్షణ

బీబీనగర్ : బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతి ప్రాజెక్ట్‌లో భాగంగా సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది, వర్మి కంపోస్టు తయారీ, నర్సరీల పెంపకంపై నైపుణ్య శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ నాగిరెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీత, ఎంపీడీఓ శ్రీవాణి పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి శంకుస్థాపన

భూదాన్‌పోచంపల్లి : గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో రూ.20లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన కొత్త గ్రామ పంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ధర్మారెడ్డిపల్లి, రాంలింగంపల్లి, అంతమ్మగూడెం గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నూతన భవనాలను మంజూరు చేసిందన్నారు. వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, సర్పంచ్ వస్పరి పారిజాత మహేశ్, ఎంపీటీసీ రావుల శ్రీదేవి ఉన్నారు.